



# ప్రజా రిపబ్లిక్

ప్రతి అక్షరం ప్రజల కోసం

స్మార్ట్ ఎడిషన్ EVENING 6 PM

సంపుటి (Volume): 1 + సంచిక (Issue): 192 + Published From: నంద్యాల (Nandyal) + పేజీలు 2 + https:www.prajarepublic.com + వెల - 1/- ఆదివారం 16 ఫిబ్రవరి 2025

RNI No: APTEL/2023/87888 Andhrapradesh, Telangana, Kurnool, Vijayawada, Vishakapatnam, Tirupati, Ananthapuram, Rajamahedravaram, Guntur, Nellore, Srikakulam, Thadepallegudem, Kadapa, Ongole


### అనౌన్స్‌మెంట్‌తో గందరగోళం..

## అదే తొక్కిసలాట: ఢిల్లీ పోలీసులు

ఒక రైల్వే అనౌన్స్‌మెంట్ ఢిల్లీ రైల్వేస్టేషన్‌లో తొక్కిసలాటకు కారణమైందని పోలీసులు చెబుతున్నారు.

**ఢిల్లీ, ఫిబ్రవరి 16, (రిపబ్లిక్ న్యూస్):** ఢిల్లీ రైల్వే స్టేషన్లో తొక్కిసలాటకు కుంభమేళాకు వెళ్లే రైళ్ల పేర్లలో గందరగోళమే కారణం కావచ్చని పోలీసులు చెబుతున్నారు. ప్రయాగ్ రాజ్కు వెళ్లే రెండు రైళ్లకు దాదాపు ఒకేలాంటి పేరుండటంతో ప్రయాణికులు తికమకపడ్డారని పేర్కొన్నారు. నిన్న రాత్రి తొలుత ప్రయాగ్జ్ స్పెషల్ రైలు ప్లాట్ఫామ్ నెంబర్ 16 పైకి వస్తుందని అనౌన్స్మెంట్ చేశారు.



మరోవైపు 14 నెంబర్ ప్లాట్ఫామ్పై ప్రయాగ్జ్ ఎక్స్ప్రెస్ అప్పటికే ఉంది. దానినే తాము ఎక్కాల్సిన రైలుగా భ్రమించి కొందరు అక్కడకు చేరారు. కానీ, అనౌన్స్మెంట్ వినగానే.. తాము ఎక్కాల్సిన రైలు 16వ నెంబర్ ప్లాట్ఫామ్ వద్దకు వస్తోందని.. తాము దానిని అందుకోలేమని కంగారు పడ్డారు. దీంతో ఒక్కసారిగా వందల మంది ప్లాట్ఫామ్ నెంబర్ 16 వైపు పరుగులు పెట్టారు. అప్పటికే 12,13, 14 ప్రయాణికులతో కిక్కిరిసిపోయాయి. దీనికి తోడు 16వైపు వెళ్లేవారి హడావుడితో తొక్కిసలాట జరిగింది. ప్రయాగ్రాజ్ వెళ్లేందుకు ఆ సమయంలో 4 రైళ్లు ఉన్నాయి. వాటిల్లో మూడు ఆలస్యమయ్యాయి. దీంతో చాలా మంది యాత్రికులు 14వ నెంబర్ ప్లాట్ఫామ్కు చేరారు. ఢిల్లీ రైల్వే స్టేషన్లో పరిస్థితిపై ఓ యాత్రికుడు స్పందిస్తూ.. "నేను నా జీవితంలో ఎన్నడూ ఒక రైల్వే స్టేషన్ లో అంతమంది జనాలను చూడలేదు. అధికారులు అక్కడే ఉన్నారు. కానీ, ప్రయాణికుల సంఖ్య ఒక్కసారిగా పెరిగిపోవడంతో.. నియంత్రించడం వారి వల్లకాలేదు" అని వెల్లడించాడు. తొక్కిసలాట ఉదయం రాత్రి 10 గంటల సమయంలో చోటు చేసుకొంది. ఈ ఘటనలో మొత్తం 18 మంది ప్రాణాలు కోల్పోయారు. డజన్ల సంఖ్యలో గాయపడ్డారు. ఈ ఘటనలో మృతులకు రైల్వేశాఖ రూ.10 లక్షల పరిహారం ప్రకటించింది.

## అదనపు కట్నం ఇవ్వలేదని కోడలికి హెచ్ఐవీ కలుషిత ఇంజెక్షన్

అదనపు కట్నం ఇవ్వలేదని అత్తమామలు కోడలికి హెచ్ఐవీ వైరస్ కలుషితమైన ఇంజెక్షన్ ఇచ్చిన ఘటన ఉత్తరాఖండ్‌లో చోటుచేసుకుంది.

**హరిద్వార్, ఫిబ్రవరి 16, (రిపబ్లిక్ న్యూస్):** అదనపు కట్నం ఇవ్వలేదనే కోపంతో అత్తమామలు ఓ యువతిపై దారుణానికి ఒడిగట్టారు. ఎన్నిసార్లు అడిగినా అదనపు కట్నం ఇవ్వకపోవడంతో తమ కోడలికి హెచ్ఐవీ వైరస్లో కలుషితమైన ఇంజెక్షన్‌ను ఇచ్చారు. విషయం తెలుసుకున్న యువతి తండ్రి స్థానిక కోర్టును ఆశ్రయించడంతో ఈ దుశ్చర్య వెలుగులోకి వచ్చింది. బాధితురాలి తండ్రి కథనం ప్రకారం.. 2023 ఫిబ్రవరి 15న ఉత్తరప్రదేశ్కు చెందిన యువతికి ఉత్తరాఖండ్లోని హరిద్వార్కు చెందిన అభిషేక్ అలియాస్ సచిన్తో వివాహమైంది. ఈ సందర్భంగా వరుడికి రూ.15 లక్షల నగదు కట్నంగా ఇచ్చారు.



కొన్నాళ్లు బాగానే ఉన్న అత్తింటి వారు కొంతకాలం తర్వాత స్కార్పియో కారు కొనడానికి తల్లిగారి దగ్గర నుంచి మరో రూ.25 లక్షలు తీసుకురావాలని కోడలిని వేధించసాగారు. తాము అంత మొత్తం ఇచ్చుకోలేమని యువతి తల్లిదండ్రులు పేర్కొనడంతో ఆమెను ఇంటి నుంచి గెంటేశారు. అనంతరం గ్రామంలో పంచాయతీ పెద్దలు జోక్యం చేసుకొని వారికి నచ్చజెప్పి యువతిని తిరిగి అత్తింటికి పంపారు. కానీ, తీరు మార్చుకోని అత్తమామలు అదనపు కట్నం కోసం ఆమెను మానసికంగా, శారీరకంగా వేధించారు. తమ కుమారుడికి మరో వివాహం చేయాలనే ఆలోచనతో ఆమెను హత్య చేసేందుకు కుట్ర పన్నారు. ఇందులో భాగంగానే హెచ్ఐవీ వైరస్ తో కలుషితమైన ఇంజెక్షన్లు చేశారు. కొంత కాలం తర్వాత యువతి ఆరోగ్యం క్షీణించడంతో ఆస్పత్రికి తీసుకెళ్లగా ఆమెకు హెచ్ఐవీ సోకినట్లు వైద్యులు నిర్ధరించారు. భర్త అభిషేక్కు పరీక్షలు చేయగా.. అతడికి హెచ్ఐవీ నెగిటివ్ తేలడంతో బాధితురాలి కుటుంబసభ్యులు ఆమె అత్తమామలపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే, వారు నిందితులపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో బాధితురాలు స్థానిక కోర్టును ఆశ్రయించింది. కోర్టు ఆదేశాల మేరకు గంగో కొత్వాలి పోలీసులు అభిషేక్, అతడి తల్లిదండ్రులు, ఇతర కుటుంబ సభ్యులపై వరకట్న వేధింపులు, దాడి, హత్యాయత్నం వంటి పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

### మస్తాన్ సాయి కేసు..

## గవర్నర్‌కు లావణ్య న్యాయవాది లేఖ

మస్తాన్ సాయి కేసు వ్యవహారంలో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీరక్‌కు లావణ్య న్యాయవాది లేఖ రాశారు.



**అమరావతి, ఫిబ్రవరి 16, (రిపబ్లిక్ న్యూస్):** మస్తాన్ సాయి కేసు వ్యవహారంలో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీరు లావణ్య న్యాయవాది లేఖ రాశారు. గుంటూరు మస్తాన్ దర్గా ధర్మకర్తలుగా మస్తాన్సాయి కుటుంబాన్ని తొలగించాలని ఈ లేఖలో కోరారు. మస్తాన్ సాయి నేరాల వల్ల దర్గా పవిత్రతకు భంగం వాటిల్లుతుందని అందులో పేర్కొన్నారు. సీఎస్, గుంటూరు కలెక్టర్, మైనార్టీ సంక్షేమ కార్యదర్శికి కూడా లేఖలు రాశారు.

# అలనాటి నటి, నిర్మాత కృష్ణవేణి కన్నుమూత

అలనాటి నటి, నిర్మాత కృష్ణవేణి (101) కన్నుమూశారు.


**హైదరాబాద్, ఫిబ్రవరి 16, (రిపబ్లిక్ న్యూస్):** అలనాటి నటి, నిర్మాత కృష్ణవేణి (101) కన్నుమూశారు. ఆదివారం ఉదయం ఫిల్మ్ నగర్లోని నివాసంలో తుదిశ్వాస విడిచారు. ఆమె మృతి పట్ల పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు సంతాపం ప్రకటించారు. కృష్ణవేణి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు. సినీ పరిశ్రమకు ఆమె అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఎన్టీఆర్, ఘంటసాల వెంకటేశ్వ-రరావు, గాయని పి.లీలా వంటి ఎంతోమంది ప్రముఖులను 'మనదేశం'తో ఆమె తెలుగు తెరకు పరిచయం చేశారు. ఆ సినిమాకు ఓ వైపు నిర్మాతగా వ్యవహరిస్తూనే ఎన్టీఆర్కు జంటగా అందులో యాక్ట్ చేశారు. కృష్ణవేణి మృతి పట్ల ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంతాపం ప్రకటించారు. ఆమె కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.



తెలుగు సినీకీర్తిని కృష్ణవేణి నలుదిశలకు చాటారన్నారు. ఆంధ్రప్రదేశ్లోని పశ్చిమ గోదావరి జిల్లాలో 1924 డిసెంబర్ 24న కృష్ణవేణి జన్మించారు. ఆమె తండ్రి వైద్య వృత్తి నిర్వర్తించేవారు. కృష్ణవేణి డ్రామా ఆర్టిస్టు కెరీర్ను ఆరంభించారు. 1936లో విడుదలైన 'సతీ అనసూయ'తో ఆమె బాలనటిగా సినీరంగంలోకి అడుగుపెట్టారు. సినిమా అవకాశాల్లో భాగంగా కృష్ణవేణి కుటుంబం చెన్నైలో స్థిరపడింది. 1939లో మీర్జాపురం జమీందార్ ఆమె వివాహం జరిగింది. భర్తకు చెందిన శోభనాచల స్టూడియోస్ సారథ్యంలో పలు సినిమాలకు ఆమె నిర్మాతగా వ్యవహరించారు. 'దక్షయజ్ఞం', 'జీవన జ్యోతి', 'భీష్మ', 'గొల్లభామ', 'ఆహుతి' వంటి చిత్రాల్లో కృష్ణవేణి నటించారు.



"తెలుగు సినీ పరిశ్రమకు వన్నె తెచ్చిన గొప్ప వ్యక్తి కృష్ణవేణి. తెలుగు చలన చిత్ర రంగంలో తనదైన ముద్ర వేశారు. స్టూడియో అధినేత, నిర్మాత, నటిగా ఎనలేని సేవలు అందించారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నా" **-మంత్రి లోకేశ్**



"తెలుగు సినీ పరిశ్రమలో ఒక చిరు దీపం వెలిగించిన లెజండరీ కృష్ణవేణి మృతి చెందడం బాధాకారం. ఎన్టీఆర్ ను చిత్ర పరిశ్రమకు పరిచయం చేసి ఒక అమూల్యమైన కానుకను మనకు అందించారు. ఆమె జ్ఞాపకాలు ఎప్పటికీ మన హృదయంలో పదిలం. ఆమె కుటుంబసభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. ఓం శాంతి" **- మంచు విష్ణు**



"తెలుగు చలన చిత్ర పరిశ్రమలో తొలి మహిళా నిర్మాతగా గుర్తింపు పొందిన కృష్ణవేణి తుదిశ్వాస విడిచారని తెలిసి చింతించాను. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను. నటిగా, గాయనిగా, నిర్మాతగా, స్టూడియో అధినేతగా ఆమె బహుముఖ ప్రజ్ఞ చాటుకున్నారు. ఎన్టీఆర్, ఘంటసాల వెంకటేశ్వరరావులను తెలుగు సినీ పరిశ్రమకు పరిచయం చేసి ప్రత్యేక గుర్తింపు పొందారామె. ఆమె కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను" **ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్**



"ఎన్టీఆర్ నట జీవితానికి తొలి అవకాశమిచ్చిన కృష్ణవేణి మృతి బాధాకరం. నటి, నిర్మాత, స్టూడియో అధినేత, బహుముఖ ప్రజ్ఞాశాలి ఆమె. తెలుగు సినీ చరిత్రలో కృష్ణవేణిది ప్రత్యేక అధ్యాయం. 'మనదేశం' వంటి ఎన్నో గొప్ప చిత్రాలు నిర్మించారామె. ఆమె మృతి వ్యక్తిగతంగా మాకు తీరని లోటు. కృష్ణవేణి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నా" **- బాలకృష్ణ**

### సంగారెడ్డి జిల్లాలో లారీ డ్రైవర్ హత్య కేసు..

## వెలుగులోకి సంచలన విషయాలు

సంగారెడ్డి జిల్లాలో లారీ డ్రైవర్ ఆంగోత్ దశరథ్ (26) హత్య కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి.

**కల్హేర్, ఫిబ్రవరి 16, (రిపబ్లిక్ న్యూస్):** సంగారెడ్డి జిల్లాలో లారీ డ్రైవర్ ఆంగోత్ దశరథ్ (26) హత్య కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. కుమార్తెను ప్రేమిస్తున్నాడని ఆమె తండ్రి గోపాల్.. దశరథ్ను హతమార్చాడు. అనంతరం నిందితుడు పోలీస్ స్టేషన్లో లొంగిపోయాడు. దశరథు గోపాల్ తన కుమార్తెతోనే ఫోన్ చేయించి ట్రాప్ చేసినట్లు పోలీసులు గుర్తించారు. మెగ్యానాయక్ తండా వద్దకు రాగానే అతడితో నిందితుడు వాగ్వాదానికి దిగాడు. "పెళ్లయినవాడివి.. నా కుమార్తెను ఎందుకు ప్రేమిస్తున్నావు? ఆమె జీవితాన్ని ఎందుకు నాశనం చేస్తున్నావు? " అని గొడవపడ్డాడు. ఈ క్రమంలో కోపంతో దశరథ్ను బండరాయితో గోపాల్ కొట్టి చంపాడు. అనంతరం పెట్రోల్ పోసి తగులబెట్టాడు.



మృతదేహం పూర్తిగా కాలలేదని ముక్కలుగా నరికాడు. ఆ తర్వాత ముక్కలను వేర్వేరు ప్రాంతాల్లో పారేశాడు. రాత్రి నిందితుడిని విచారించిన పోలీసులు.. అనంతరం మెగ్యానాయక్ తండా శివారులోని అటవీ ప్రాంతంలో మృతదేహాన్ని కాల్చిపడేసిన చోటుకు వెళ్లారు. మృతదేహానికి శవపరీక్ష అనంతరం కుటుంబసభ్యులకు అప్పగించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నిజాంపేట్ మండలంలోని నాగధర్రాంచెందర్ తండాకు చెందిన ఆంగోత్ దశరథ్(26).. కొన్నాళ్లుగా సంగారెడ్డిలోని గణేష్ షుగర్ ఫ్యాక్టరీలో లారీ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. వీరు స్వస్థలంలోనే నివసిస్తున్నారు. మూడు రోజుల కిందట లారీ యజమానికి చెందిన ద్విచక్ర వాహనంపై దశరథ్ స్వగ్రామానికని వెళ్లాడు. స్థానికంగా లేకపోవడం, స్వగ్రామానికి చేరుకోకపోవడంతో ఆయన భార్య సంగారెడ్డి రూరల్ ఠాణాలో ఫిర్యాదు చేయగా.. శుక్రవారం అదృశ్యం కేసు నమోదైంది. శనివారం నిజాంపేట్ మండలంలోని మెగ్యానాయక్ండాకు చెందిన గోపాల్ తానే దశరథ్ను హత్య చేశానని నారాయణఖేడ్ స్టేషన్లో లొంగిపోయాడు. నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేసి ఈ ఘటనకు సంబంధించిన మరిన్ని వివరాలు రాబడుతున్నట్లు సమాచారం.

## కాంగ్రెస్ ప్రభుత్వంపై ఏడాదిలోనే తీవ్ర వత్యిరేకత: కిషన్ రెడ్డి

తెలంగాణలో భారాసను అధికారం నుంచి దించేందుకు పదేళ్లు పట్టిందని కేంద్ర మంత్రి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు.




**హనుమకొండ, ఫిబ్రవరి 16, (రిపబ్లిక్ న్యూస్):** తెలంగాణలో భారాసను అధికారంలో నుంచి దించేందుకు పదేళ్లు పట్టిందని కేంద్ర మంత్రి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ఏడాదిలోనే తీవ్ర వత్యిరేకత వచ్చిందని విమర్శించారు. హనుమకొండలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఆరు గ్యారంటీలు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. 2014 తర్వాత మండలిని భారాస తమకు మద్దతుగా మార్చుకుందన్నారు. పోరాటం చేసే వారు లేకుండా తమకు మద్దతుగా ఉన్నవారినే ఆ పార్టీ ఎంచుకుందని ఆరోపించారు.

## ఘనంగా వెంకయ్యనాయుడు మనవడి వివాహ రిసెప్షన్.. హాజరైన ప్రముఖులు

మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడి మనవడు విష్ణు-సాత్విక వివాహ రిసెప్షన్ ఘనంగా జరిగింది. శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా వెంకటాచలం సమీపంలోని స్వర్ణభారత్ ట్రస్టో నిర్వహించిన ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు హాజరయ్యారు.



**నెల్లూరు, ఫిబ్రవరి 16, (రిపబ్లిక్ న్యూస్):** మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడి మనవడు విష్ణు-సాత్విక వివాహ రిసెప్షన్ ఘనంగా జరిగింది. శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా వెంకటాచలం సమీపంలోని స్వర్ణభారత్ ట్రస్టో నిర్వహించిన ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు హాజరయ్యారు. హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ, ఏపీ మంత్రులు నారా లోకేశ్, నారాయణ, ఆనం రామనారాయణరెడ్డి, మాజీ మంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్రెడ్డి, కామినేని శ్రీనివాస్ తదితరులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఏపీ కృష్ణా జలాలు తరలిస్తోంటే.. కాంగ్రెస్ చోద్యం చూస్తోంది: కేటీఆర్

ఏపీ ఇష్టారాజ్యంగా కృష్ణా జలాలను తరలిస్తుంటే కాంగ్రెస్ చోద్యం చూస్తోందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మండిపడ్డారు.



**హైదరాబాద్, ఫిబ్రవరి 16, (రిపబ్లిక్ న్యూస్):** ఏపీ ఇష్టారాజ్యంగా కృష్ణా జలాలను తరలిస్తుంటే కాంగ్రెస్ చోద్యం చూస్తోందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మండిపడ్డారు. కృష్ణా జలాల నుంచి ఏపీ ఇప్పటికే 646 టీఎంసీలు వినియోగించిందని, నదీ జలాలను ఆంధ్రప్రదేశ్ తన్నుకుపోతుంటే రేవంత్ సర్కారు చలనం లేకుండా ఉందని ఎద్దేవా చేశారు. ఏడాది కాలంలోనే కాంగ్రెస్ పంట పొలాలను ఎండబెట్టిందని 'ఎక్స్' వేదికగా విమర్శించారు. నీళ్లు, నిధులు, నియామకాల్లో న్యాయం కోసం ఏర్పడ్డ రాష్ట్రంలో.. ఒక్కొక్కటిగా అన్నింటినీ కాంగ్రెస్ గంగలో కలుపుతోందన్నారు. కేఆర్ఎంబీ పరిధిలోని త్రీమెన్ కమిటీ దిక్కులేదు, సాగర్, శ్రీశైలంలో నీళ్లు అడుగంటి పొలాలు ఎండుతున్నా నిమ్మకు నీరెత్తినట్టు కాంగ్రెస్ వ్యవహరిస్తోందని ట్వీట్ చేశారు

## విశాఖలో రూ.700 కోట్ల నాలా కుంభకోణం: జనసేన కార్పొరేటర్ మూర్తి యాదవ్

విశాఖలో సుమారు రూ.700 కోట్ల నాలా కుంభకోణం జరిగిందని జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ ఆరోపించారు.



**విశాఖపట్నం, ఫిబ్రవరి 16, (రిపబ్లిక్ న్యూస్):** విశాఖలో సుమారు రూ.700 కోట్ల నాలా కుంభకోణం జరిగిందని జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ ఆరోపించారు. వైకాపా హయాంలో భారీ ఎత్తున నాలా పన్ను కుంభకోణం జరిగిందని, ఆ పార్టీ నేతలతో కలిసి అధికారులు ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని దుయ్యబట్టారు. ఒక్క విశాఖలోనే రూ.700 కోట్ల బకాయిలు ఉంటే రాష్ట్ర వ్యాప్తంగా ఎంత ఉంటాయనేది ప్రభుత్వం ఆలోచన చేయాలన్నారు. దీనిపై సీనియర్ ఐఏఎస్ అధికారితో పూర్తి స్థాయి విచారణ చేపట్టాలని కోరారు. ఈ అంశంపై సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్కు లేఖ రాయనున్నట్టు చెప్పారు.

printed and published by B.Nagendra on behaly of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: B.NAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

# జాతీయ అవార్డు కోసం ఎదురుచూస్తున్నా.. ఎందుకంటే..: సాయిపల్లవి

**జాతీయ అవార్డు కోసం తాను ఎదురుచూస్తున్నానని నటి సాయిపల్లవి అన్నారు. అందుకు ఓ కారణం ఉందని చెప్పారు.**



'మలార్' నుంచి 'సత్య' వరకూ పాత్ర ఏదైనా సరే తన నటనతో ప్రాణం పోశారు నటి సాయిపల్లవి. అందం, అభినయంతో ఎంతో మంది అభిమానులను సొంతం చేసుకున్నారీ భామ. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె జాతీయ అవార్డు కోసం తాను ఎదురుచూస్తున్నానన్నారు. అందుకొక బలమైన కారణం కూడా ఉందని చెప్పారు. ఇంతకీ ఆ కారణం ఏమిటంటే. "జాతీయ అవార్డు అందుకోవాలని నాకు ఎంతో ఆశగా ఉంది. ఎందుకంటే, నాకు 21 ఏళ్ల వయసు ఉన్నప్పుడు మా మామ్మ ఓ చీర ఇచ్చింది. పెళ్లి చేసుకున్నప్పుడు దానిని కట్టుకోమని చెప్పింది. అప్పటికి నేనింకా సినిమాల్లోకి రాలేదు. కాబట్టి పెళ్లి చేసుకున్నప్పుడు దానిని కట్టుకుందామనుకున్నా. ఆ తర్వాత మూడేళ్లకు సినిమాల్లోకి అడుగుపెట్టా. నా తొలి చిత్రం 'ప్రేమమ్' కోసం వర్క్ చేశా. పరిశ్రమలోకి వచ్చిన తొలినాళ్లలో ఏదో ఒక రోజు తప్పకుండా ఒక ప్రతిష్ఠాత్మక అవార్డు అందుకుంటానని నమ్మాను. జాతీయ అవార్డు అంటే ఆ రోజుల్లో ఎంతో గొప్ప. కాబట్టి, దానిని అందుకున్న రోజు ఈ చీర కట్టుకుని అవార్డుల ప్రదానోత్సవానికి హాజరు కావాలని నిర్ణయించుకున్నా. దానిని అందుకున్నా, అందుకోకపోయినా.. ఈ చీర ధరించే వరకూ నాపై ఒత్తిడి ఉంటూనే ఉంటుంది" అని సాయిపల్లవి తెలిపారు. 'గార్గి' చిత్రానికి గాను సాయిపల్లవికి జాతీయ అవార్డు వరిస్తుందని ఆమె అభిమానులు ఎంతో ఆశపడ్డారు. కాకపోతే, చివరకు నిరాశ ఎదురైంది. ఆ ఏడాది నిత్యామేనన్ను నేషనల్ అవార్డు వరించింది. సాయిపల్లవి కథానాయికగా నటించిన రీసెంట్ మూవీ 'తండేల్. దీనిలో నాగచైతన్య హీరోగా నటించారు. చందూ మొండేటి ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. ఇటీవల విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద విజయాన్ని అందుకుంది. దేవిశ్రీ ప్రసాద్ స్వరాలు అందించారు. అల్లు అరవింద్ సమర్పణలో బన్నీ వాస్ దీనిని నిర్మించారు.

# నా ఫొటోలు తీసుకోండి కానీ.. వారిని మాత్రం క్లిక్ చేయొద్దు:కరీనా కపూర్

**ఫొటోగ్రాఫర్లకు మరోసారి విజ్ఞప్తి చేశారు బాలీవుడ్ నటి కరీనా కపూర్. తన ఫొటోలు మాత్రమే. తీసుకోవాలని కోరారు.**




తన భర్త, నటుడు సైఫ్ అలీఖాన్ పై దాడి తర్వాత పిల్లల వ్యక్తిగత గోప్యత విషయంలో ఎన్నో జాగ్రత్తలు పాటిస్తున్నారు నటి కరీనాకపూర్. ఇందులో భాగంగానే తన పిల్లల ఫొటోలు తీయొద్దని ఇటీవల ఫొటోగ్రాఫర్లకు ఆమె విజ్ఞప్తి చేసిన విషయం తెలిసిందే. తండ్రి రణధీర్ కపూర్ పుట్టినరోజు వేడుకలకు పిల్లలతో కలిసి హాజరయ్యారు కరీనాకపూర్. ఈవెంట్లోకి ఆమె అడుగుపెడుతోన్న సమయంలో పలువురు ఫొటోలు తీసేందుకు ఆసక్తి కనబరిచారు. దీంతో ఆమె.. "నా ఫొటోలు మాత్రమే తీసుకోండి. దయచేసి పిల్లల ఫొటోలను తీయొద్దు. ఇప్పటికే ఈ విషయం గురించి మీ అందరితో చెప్పాను" అని అన్నారు. దీంతో ఫొటోగ్రాఫర్లు ఆమె ఫొటోలు మాత్రమే తీసుకున్నారు. అక్కడి నుంచి వెళ్తున్న సమయంలోనూ కరీనా మరోసారి రిక్వెస్ట్ చేశారు. పిల్లల ప్రైవేసీకి భంగం కలిగించవద్దన్నారు. గత నెలలో సైఫ్ అలీఖాన్పై దాడి జరిగిన విషయం తెలిసిందే. చోరీ కోసం వారి ఇంట్లోకి ప్రవేశించిన దుండగుడు అతడిపై ఆరుసార్లు కత్తితో దాడి చేశాడు. సైఫ్, అతడి కుటుంబ సభ్యులు నిద్రలో ఉండగా.. అతడి చిన్న కుమారుడు జేహ్ గదిలోకి దుండగుడు వెళ్లాడు. దీంతో కేర్టేకర్ కేకలు వేయగా సైఫ్ అక్కడికి చేరుకొన్న సమయంలో పెనుగులాట జరిగింది. ఈ క్రమంలో సైఫ్కు ఆరుచోట్ల కత్తి గాయాలయ్యాయి. శస్త్ర చికిత్స అనంతరం ప్రస్తుతం ఆయన కోలుకుంటున్నారు. ఈ దాడి తర్వాత కరీనాకపూర్ ఫొటోగ్రాఫర్లను విజ్ఞప్తి చేశారు. అంతేకాదు.. కరీనా, సైఫ్ ల ఫొటోల కోసం కూడా వారి నివాసం వద్ద ఉండొద్దని పీఆర్ టీమ్ తెలిపింది. ఏదైనా ఈవెంట్లలో కనిపిస్తే ఈ దంపతుల చిత్రాలు తీసుకోమని సూచించింది.

రిపబ్లిక్ సినిమా CINEMA

# 'డాకు మహారాజ్ ఓటీటీ రిలీజ్ డేట్ ఫిక్స్

**బాలకృష్ణ హీరోగా బాబీ దర్శకత్వం వహించిన చిత్రం 'డాకు మహారాజ్. ఈ సినిమా ఓటీటీ రిలీజ్కు రంగం సిద్ధమైంది.**





బాలకృష్ణ హీరోగా బాబీ దర్శకత్వం వహించిన చిత్రం 'డాకు మహారాజ్'. ప్రజ్ఞా జైసాప్వల్, శ్రద్ధా శ్రీనాథ్, ఊర్వశీ రౌతేలా, బాబీ దేవోల్ కీలక పాత్రలు పోషించారు. సంక్రాంతి కానుకగా జనవరి 12న విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద విజయాన్ని అందుకుంది. దీని ఓటీటీ విడుదల కోసం సినీ ప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలోనే 'నెటిక్స్' తాజాగా 'డాకు మహారాజ్ స్ట్రీమింగ్ డేట్ను ప్రకటించింది. ఫిబ్రవరి 21 నుంచి తమ ప్లాట్ఫామ్లో వీక్షించవచ్చని తెలిపింది. కథేంటంటే: చిత్తూరు జిల్లా మదనపల్లిలో మొదలవుతుంది కథ. అక్కడ కాఫీ ఎస్టేటికి అధిపతి అయిన కృష్ణమూర్తి (సచిన్ ఖేద్కర్) విద్యాసంస్థల్ని నడుపుతుంటాడు. తన మనవరాలు వైష్ణవి అంటే ప్రాణం. చిన్నప్పుడే తల్లి చనిపోవడంతో ఆ పాపకి అన్నీ తామై కుటుంబమంతా అల్లారు ముద్దుగా పెంచుతుంటుంది. అలాంటి వైష్ణవి ప్రాణాలకి లోకల్ ఎమ్మెల్యే త్రిమూర్తులు (రవికిషన్) నుంచి ముప్పు ఏర్పడుతుంది. దాంతో ఆ ఇంట్లోనే పనిచేస్తున్న తన సైన్యం నుంచి భోపాల్లో ఉన్న మహారాజ్ (బాలకృష్ణ)కి వర్తమానం అందుతుంది. వైష్ణవిని కంటికి రెప్పలా కాపాడతానని మాట ఇచ్చిన మహారాజ్ తన పేరుని నానాజీగా మార్చుకుని రంగంలోకి దిగుతాడు. ఇంతకీ ఈ మహారాజ్ ఎవరు? భోపాల్లో ఎందుకు ఉండాల్సి వచ్చింది? వైష్ణవికీ, ఆయనకీ సంబంధం ఏమిటి? ఈ కథతో బల్వంత్ ఠాకూర్ (బాబీ దేవోల్), నందిని (శ్రద్ధా శ్రీనాథ్), కావేరి (ప్రజ్ఞా జైస్వాల్)లకు సంబంధం ఏమిటనే విషయాలు తెలియాలంటే సినిమా చూడాల్సిందే!

## చరిత్రలో నేటి ప్రత్యేకత

- **1944:** భారతీయ చలనచిత్ర
- పితామహుడిగా పేరుగాంచిన దాదాసాహెబ్ ఫాల్కే మరణం (జ.1870). (చిత్రంలో)
- **1954:** వెస్టిండీస్కు క్రికెట్ క్రీడాకారుడు మైకెల్ హెూల్డింగ్ జననం.
- **1956:** భారతదేశానికి చెందిన ఖగోళ భౌతిక శాస్త్రవేత్త మేఘనాథ్ సాహా మరణం (జ.1893).
- **1961:** ఆర్థిక శాస్త్రవేత్త, విశ్వవిద్యాలయ సంచాలకుడు వాసిరెడ్డి శ్రీకృష్ణ మరణం (జ.1902).


**1964:** పారిశ్రామికవేత్త, భారత
- పార్లమెంటు సభ్యుడు లగడపాటి రాజగోపాల్ జననం.

**1985:** తెలుగు పాత్రికేయుడు, పత్రికా
- సంపాదకుడు, రచయిత నార్ల వెంకటేశ్వరరావు మరణం (జ.1908).

**2005:** ఐక్యరాజ్య సమితి పర్యవేక్షణలో
- పర్యావరణ పరిరక్షణ లక్ష్యంతో మొదలైన క్యోటో ఒప్పందం అమలులోకి వచ్చింది.




దాదాసాహెబ్ ఫాల్కే



మైకెల్ హెూల్డింగ్



మేఘనాథ్ సాహా



వాసిరెడ్డి శ్రీకృష్ణ



లగడపాటి రాజగోపాల్



నార్ల వెంకటేశ్వరరావు

రిపబ్లిక్ స్పోర్ట్స్ SPORTS

# ఛాంపియన్స్ ట్రోఫీ 2025.. భారత్ మ్యాచ్లకు అదనపు టికెట్లు

**చాంపియన్స్ ట్రోఫీ కోసం భారత్ సిద్ధమైంది. ఇప్పటికే దుబాయ్కు చేరుకుంది. టీమ్ ఇండియా మ్యాచ్లను చూసేందుకు అభిమానులు ఆసక్తి చూపిస్తారనడంలో ఎటువంటి సందేహం లేదు.**



ఛాంపియన్స్ ట్రోఫీలో భారత మ్యాచ్లను వీక్షించాలనుకొనే అభిమానులకు ఐసీసీ గుడ్న్యూస్ చెప్పింది. అదనంగా టికెట్లను జారీ చేస్తూ నిర్ణయం తీసుకుంది. మధ్యాహ్నం నుంచే టికెట్లను ఆన్లైన్లో అందుబాటులో ఉంచింది. ఇక ఫైనల్ మ్యాచ్కు టికెట్లను తొలి సెమీస్ ముగిశాక విడుదల చేసే అవకాశం ఉంది. టీమ్ ఇండియా ఫైనలు చేరితే దుబాయ్ వేదికగానే ఆ మ్యాచ్ జరగనుంది. దీంతో వేదిక ఖరారు కావాలంటే మొదటి సెమీస్ ఫలితం రావాలి. గ్రూప్ స్టేజ్లో భారత్ తన తొలి మ్యాచ్ను బంగ్లాదేశ్తో ఫిబ్రవరి 20న తలపడనుంది. ఫిబ్రవరి 23న పాక్తో, మార్చి 2న న్యూజిలాండ్ భారత్ ఆడనుంది. మార్చి 4న తొలి సెమీస్ జరగనుంది. "భారత్ ఆడే తొలి మ్యాచ్ను చూసేందుకు ఇప్పటికే టికెట్లను అందుబాటులో ఉంచాం. పాక్, న్యూజిలాండ్తో పోరును వీక్షించాలనుకొనే అభిమానులకూ టికెట్లు సిద్ధంగా ఉన్నాయి. అదనంగా మరికొన్ని టికెట్లను అందుబాటులోకి తీసుకొచ్చాం. ఇక సెమీస్ క్కా పరిమితమైన టికెట్లు ఉన్నాయి. ఫైనల్ మ్యాచ్ కోసం టికెట్లను ఇంకా విడుదల చేయ-ంలేదు. అదంతా భారత్ మీదే ఆధారపడి ఉంది. టీమిండియా సెమీస్కు చేరి.. అక్కడ విజయం సాధించి ఫైనల్కు వస్తే దుబాయ్ ఆతిథ్యం ఇవ్వనుంది. లేకపోతే లాహెూర్ లోనే టైటిల్ పోరు ఉంటుంది" అని ఐసీసీ వెల్లడించింది. ఛాంపియన్స్ ట్రోఫీ గ్రూప్ %ూ%లో భారత్, పాకిస్థాన్, న్యూజిలాండ్, బంగ్లాదేశ్ ఉన్నాయి. పాకిస్థాన్ ఆతిథ్యాన టోర్నీ జరగనుంది. తొలి మ్యాచ్ పాక్- న్యూజిలాండ్ జట్ల మధ్య ఫిబ్రవరి 19తో ట్రోఫీ ప్రారంభం కానుంది.

## ఇంటి చిట్కాలు

చాలా మంది ఎలుకల మందుతో వాటిని తరిమికొట్టడానికి ప్రయత్నిస్తారు. ఎలుకల మందుతో పాటు వివిధ రసాయనాలతో వాటి బెడద వదిలించుకోవాలనుకుంటారు. అయితే.. ఇంట్లో చిన్న పిల్లలు ఉంటే ఈ రసాయనాలు చాలా ప్రమాదం. పిల్లలకు తెలియకుండా రసాయనాల్ని, ఎలుకల మందును నోట్లో పెట్టుకునే అవకాశం ఉంది.

ఎలుకల భయం అనేది ప్రతి ఇళ్లల్లో ఉంటుంది. ఎక్కడో మూలల్లో నక్కి ఇంటి మొత్తాన్ని నాశనం చేస్తుంటాయి ఎలుకలు. ఇక, వాటి మల వ్యర్థాల నుంచి వచ్చే వాసన చాలా భయంకరంగా ఉంటుంది. ఇక కర్మ కాలి.. ఎలుక చచ్చిపోతే.. ఆ వాసనను తట్టుకోవడం ఎవ్వరీ వల్ల కాదు. ఆ వాసనకు వాంతులు వస్తాయి. అంతేకాదు ఎలుకలు చేసే పనుల వల్ల తలనొప్పి వస్తుంది. ఒక్కోసారి అల్మారాలో ఉంచిన కొత్త బట్టల్ని పాడు చేస్తాయి. మనం తినే తిండిని కూడా వదలవు. ఒక్కోసారి డబ్బుల్ని కూడా నాశనం చేస్తాయి. అంతే కాదు ప్లేగు వంటి ప్రమాదకరమైన వ్యాధులు ఎలుకల వల్ల వస్తాయి. అందుకే వీటిని ఇంటి నుంచి తరిమికొట్టాలి.చాలా మంది ఎలుకల మందుతో వాటిని తరిమికొట్టడానికి ప్రయత్నిస్తారు. ఎలుకల మందుతో పాటు వివిధ రసాయనాలతో వాటి బెడద వదిలించుకోవాలనుకుంటారు. అయితే.. ఇంట్లో చిన్న పిల్లలు ఉంటే ఈ రసాయనాలు చాలా ప్రమాదం. పిల్లలకు తెలియకుండా రసాయనాల్ని, ఎలుకల మందును నోట్లో పెట్టుకునే అవకాశం ఉంది. అందుకే ఎలాంటి టెన్షన్ లేకుండా.. ఎలుకల్ని తరిమికొట్టేందుకు కొన్ని ఇంటి చిట్కాలు బాగా పనిచేస్తాయి. అందులో గోధుమ పిండి ఒకటి. గోధుమ పిండి ఉపయోగించి ఎలుకల్ని ఇంటి నుంచి తరిమికొట్టవచ్చు. ఎలానో ఇక్కడ తెలుసుకోండి.

# గోధుమ పిండి ఇంట్లోకి ఎలుకలు రాకుండా ఆపుతుంది, అయితే వాడే విధానం ఏంటో తెలుసా?



### మొదటి చిట్కా కోసం కావాల్సిన పదార్థాలు



పిసికిన పిండి
బిర్యానీ ఆకులు
టీ ఆకులు
వంట సోడా
డిటర్జెంట్ పౌడర్

### పిండిని ఎలా తయారు చేయాలి



ఇంటి నుంచి ఎలుకలను తరిమికొట్టడానికి, ముందుగా గోధుమ పిండిని సాధారణ పద్ధతిలో పిసికి కలుపుకోవాలి. ఇప్పుడు ఒక గిన్నెలో బిర్యానీ ఆకులు, టీ ఆకులు, బేకింగ్ సోడా, డిటర్జెంట్ పౌడర్ వేసి కలపాలి. మీరు ఈ మిశ్రమాన్ని స్టఫింగ్గా ఉపయోగించాలి. పిండిని సన్నని ఉండలుగా చేసి, ఆ మిశ్రమాన్ని మధ్యలో ఉంచి బంతుల్లా చుట్టుకోవాలి. ఇలా పిండితో చిన్న చిన్న ఉండలను తయారు చేసి ఇంటి మూలల్లో ఉంచండి. లేదా ఎలుకలు ఎక్కువగా కనిపించే ప్రాంతాల్లో ఉంచండి. ఈ ఘాటైన వాసనలు కలిగిన వస్తువులు ఎలుకలను ఇంటి నుంచి దూరంగా ఉంచుతాయి. అంతేకాకుండా వీటిని తిన్న తర్వాత వాటి ఘాటుకు తట్టుకోలేక ఇంటి నుంచి పారిపోతాయి.

### రెండో చిట్కా కోసం కావాల్సిన పదార్థాలు




గోధుమ పిండి బంతి
పొగాకు
ఎండు మిర్చి
దేశీ నెయ్యి

### దీన్ని ఎలా వాడాలి



మొదటి చిట్కాని ఫాలో అయినట్టే రెండో ట్రిక్ కూడా ఉపయోగించాలి. అయితే, ఇక్కడ పిండి మధ్యలో పెట్టే స్టఫింగ్ మాత్రమే మారుతుంది. పొగాకు, ఎండి మిర్చి పొడి, దేశీ నెయ్యిని బాగా కలపాలి. ఇప్పుడు పిండి మధ్యలో ఈ మిశ్రమాన్ని పెట్టి బంతుల్లా చుట్టుకోవాలి. మీరు ఈ బంతులను వేర్వేరు మూలల్లో ఉంచవచ్చు. నిజానికి, దేశీ నెయ్యి వాసన కారణంగా ఎలుకలు పిండి ముద్దల వైపు ఆకర్షణకు గురవుతాయి. ఇక, పొగాకు ఒక మత్తు పదార్థం. ఎండు మిర్చి ఘాటుగా ఉంటుంది. దీనిని తిన్న తర్వాత అవి ఇంటి నుండి వెళ్లిపోతాయి.

### వీటిని కూడా వాడుకోవచ్చు



పిండిలో ఘాటైన వాసనలు ఉన్న పదార్థాలు వాడటం మంచి ఆప్షన్. ఎలుకలను తరిమికొట్టడానికి ఎర్ర మిరపకాయ, పొగాకు, బే ఆకులతో పాటు, వెల్లుల్లి, పుదీనా లేదా యూకలిప్టస్ నూనెను కూడా ఉపయోగించవచ్చు . అన్ని వస్తువులను పిండి ముద్దలో ఉంచాలి. ఆ పిండి ముద్దల్ని ఇంటి మూలాల్లో లేదా ఎలుకలు ఎక్కువ ఉండే ప్రాంతాల్లో ఉంచాలి. వీటి దెబ్బకి ఎలుకలు ఇంటి నుంచి పారిపోతాయి.

### గమనిక

ఇది సోషల్ సమాచారం మాత్రమే. కొన్ని అధ్యయనాలు, సంబంధిత నిపుణుల ప్రకారం ఈ వివరాలు అందించాం. ఇవి పాటించాలని సమయం తెలుగు చెప్పడం లేదు. ఈ విషయాల్ని ధృవీకరిచడం లేదు.